# ప్రెస్ రిలీజ్: ఆంధ్ర ప్రదేశ్‌లో MGNREGA అమలు (2024 ఏప్రిల్-సెప్టెంబర్) పై లిబ్‌టెక్ ఇండియా నివేదిక ప్రధాన అంశాలు

ఆంధ్ర ప్రదేశ్, అక్టోబర్ 24, 2024 – లిబ్‌టెక్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) అమలు పై నివేదికను విడుదల చేసింది. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో ఉపాధి హామీలో ఎంప్లాయిమెంట్ ధోరణలు, అమలులో సవాళ్ళ పై ఈ నివేదిక ముఖ్యమైన విశ్లేషణలు అందిస్తుంది. 2023 ఏప్రిల్-సెప్టెంబర్ కాలం తో పోల్చినప్పుడు ఉపాధి సరళిలో వచ్చే మార్పులపై అవగాహన కల్పిస్తుంది.

నివేదిక ముఖ్యాంశాలు:

**1.** ఉపాధిలో **11.8%** తగ్గుదల:

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌లో నమోదు ఐన మొత్తం పనిదినాలు, 2023-24 ఇదే కాలం తో పోల్చినప్పుడు 11.8% తగ్గాయి. ఈ తగ్గుదల దేశవ్యాప్తంగా 16% తగ్గుదలను  అనుసరించింది.

**2.** కొన్ని జిల్లాల్లో తీవ్రమైన తగ్గుదల:

ఆంధ్ర ప్రదేశ్‌లో 26 జిల్లాల్లో 22 జిల్లాలు ఉపాధి తగ్గుదలను ఎదుర్కొన్నాయి. నెల్లూరు (35.1%), కర్నూలు (30.9%), తిరుపతి (22.4%) అత్యధిక తగ్గుదలను నమోదు చేశాయి. వీటికి భిన్నంగా, పార్వతిపురం మన్యం (17.6%), శ్రీ సత్యసాయి (8.0%), మరియు అల్లూరి సీతారామరాజు (4.7%) జిల్లాలు పనిదినాల్లో పెరుగుదలను చూపించాయి.

**3.** సామజిక వర్గాల వారీగా ఉపాధి సరళి:

సామజిక వర్గాల ఆధారిత విశ్లేషణలో, షెడ్యూల్ కులాలు (15.5%) మరియు "ఇతరులు" వర్గం (12.6%) లో పనిదినాలు గణనీయంగా తగ్గాయి, అయితే షెడ్యూల్ తెగలు (1.7%) కొద్దిగా పెరిగాయి.

**4.** కార్మికులు తొలగింపు-చేర్పు:

ఆంధ్ర ప్రదేశ్‌లో 2.85 లక్షల మంది కార్మికులు తొలగించబడ్డారు కానీ 3.43 లక్షల మంది కొత్తగా చేర్చబడ్డారు, ఇది 0.59 లక్షల మంది నికర చేర్పునకు దారితీసింది. ఇది దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల తొలగింపుల కన్నా విరుద్ధంగా ఉంది, అక్కడ తొలగింపులు ఎక్కువగా ఉండి, చేర్పులు తక్కువగా ఉన్నాయి.

**5.** కేంద్ర ప్రభుత్వ జోక్యం:

సంవత్సరం మంచి ప్రారంభం అయినప్పటికీ, మే 2024లో కేంద్రం నుండి వచ్చిన ఒక ఆదేశం పనిదినాల్లో తగ్గుదలకు కారణమై ఉండొచ్చు. వ్యవసాయ సంబంధిత కార్యకలాపాల్లో 60% ఖర్చు నియమంతో పాటూ మరికొన్ని నియమాలను పాటించలేదని  కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ముగింపు:

ఆంధ్ర ప్రదేశ్‌లో MGNREGA పథకం అమలు లో ఉపాధి అవకాశాలు తగ్గడం పట్ల నివేదిక ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ సవాళ్ళను అధిగమించడానికి రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికి పిలుపునిచ్చింది.

**లిబ్‌టెక్ ఇండియా గురించి:**

లిబ్‌టెక్ ఇండియా, గ్రామీణ భారత్‌లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో పారదర్శకత మరియు సమర్థత పెంపొందించడానికి కృషి చేస్తున్న ఇంజనీర్లు, సామాజిక శాస్త్రవేత్తలు, మరియు సామాజిక కార్యకర్తల సమూహం. గత దశాబ్దం నుండి, MGNREGA వంటి పథకాలపై అవగాహన కల్పించడానికి మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో పారదర్శకతను పెంచడానికి పనిచేస్తున్నారు.

మీడియా సంబంధిత వివరాల కోసం:
Contact- Rahul-+91 91088 79068
ఈమెయిల్: contactus@libtech.in
వెబ్‌సైట్: http://libtech.in